క్లుప్తంగా

మునగాల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా జవహర్‌లాల్



మునగాల : మునగాల మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా బాణోతు జవహర్‌లాల్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. జవహర్‌లాల్ ప్రస్తుతం నడిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తూ పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్‌ఏసీ) మునగాలకు బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన గుగులోతు కృష్ణానాయక్ బదిలీపై మేడ్చల్ జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ మాట్లాడుతూ మండలంలో భూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా విధులు నిర్వర్తిస్తానన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న మిత్రులు

మునగాల : మండల పరిధిలోని జగన్నాథపురానికి చెందిన వీరప్రసాద్ తండ్రి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. కాగా నడిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరప్రసాద్‌తో పాటు 2004- 2005 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన అతని మిత్రులు శుక్రవారం రూ.11,600 ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో మిత్రులు షేక్ జానీ, సైదులు, నరేష్, గోవర్ధన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం



అనిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కోదాడరూరల్ : ఎందరో అమరుల ప్రాణత్యాగ ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పలువురు అన్నారు. మండల పరిధిలోని రామలక్ష్మీపురంలో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అన్నెం అనిత 12వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనిత కుటుంబ సభ్యులు అన్నెం పెద్ద అంజిరెడ్డి, రామసీతమ్మ, స్థానికులు లక్ష్మారెడ్డి, కొప్పుల రాంరెడ్డి, కోటిరెడ్డి తదితరులు ఉన్నారు.


దాతల సహకారం అభినందనీయం



విరాళం అందజేస్తున్న వెంకటరెడ్డి

నడిగూడెం : ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని శ్రీ షిర్డీ సాయి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి నడిగూడెంకు చెందిన పందిరి రామచంద్రారెడ్డి- లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పందిరి వెంకటరెడ్డి- పద్మలు రూ.51,116ల విరాళాన్ని ఆలయ కమిటీకి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో అనంతుల కృష్ణయ్య, భోనగిరి ఉపేందర్, పాల్గొన్నారు.

ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు



జాన్ గుటెన్ బర్గ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ సభ్యులు

కోదాడఅర్బన్ : కోదాడ ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రింటర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలాజీనగర్‌లో గల దేవాలయంలో అచ్చుయంత్రం కనుగొన్న జాన్ గుటెన్ బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సురకంటి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న ధరలతో తాము నష్టపోతున్నామని, ప్రభుత్వాలు తమకు రాయితీలు కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, దాసరి శ్రీనివాస్, బబ్లు, చంద్రారెడ్డి, రవి, ఏసుబాబు, ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సమావేశం

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ మండల పరిషత్ సమావేశాన్ని శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శాంతకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వచ్చే వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు చర్చించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు.

అలంకారప్రాయంగా సిగ్నల్ లైట్స్

- నిర్వహణ లోపంతో నిత్యం మరమ్మతులు
- రోడ్లపై ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్న వాహనదారులు



కోదాడలో నిరుపయోగంగా ఉన్న సిగ్నల్ లైట్స్



ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. దీంతో పట్టణంలోని రోడ్లపై నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అయితే ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహణ లోపంతో అవి నిత్యం మరమ్మతులకు గురవుతున్నా యి. వాటిని ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలల్లో ఎప్పుడూ ఏదో ఒక సాంకేతిక సమస్యతో పని చే యడం లేదు. అయినా సంబంధిత అధికారులు మా త్రం పట్టించుకోవడం లేదని పట్టణవాసులు అంటున్నారు.

రెండు చోట్ల ఇలానే..

పట్టణంలో ఎక్కువగా రద్దీగా ఉండే ప్రధాన కూడళ్లు అయిన రంగా థియేటర్ సెంటర్, ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఈ సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేశారు. అవి ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటివరకు సక్రమంగా పని చేసిన దాఖలాలు లేవు. ఖమ్మం క్రాస్‌రోడ్‌లో నుంచి అంతరాష్ట్ర వాహనాలతో పాటు పలు జిల్లాల భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండడంతో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారుతోంది.

అస్తవ్యస్తంగా ట్రాఫిక్..

కాగా, రంగా థియేటర్ సెంటర్ క్రాసింగ్ నుంచి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు పలు పనుల నిమిత్తం రోజూ పట్టణానికి వచ్చి వెళ్తుంటారు. అలాగే పాఠశాలలు, కళాశాలల బస్సులు ఈ సెంటర్ల నుంచే వెళ్తుంటాయి. మధ్యాహ్న సమయంలో ట్రాఫిక్ అంతగా ఉండక పోయిన ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు విపరీతమైన ట్రాఫిక్ ఉంటుంది. ఈ సమయాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు కూడా విధుల్లో హాజరయ్యేందుకు వెళ్తుంటారు. ఆ సమయంలో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తుండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. పాదచారులు రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. కావున పోలీస్ అధికారులు చొరవ చూపి సిగ్నల్ లైట్లకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి



కోదాడ పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్నారు. కావునా సంబంధిత అధికారులు స్పందించి సిగ్నల్స్ పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

– గాలి శ్రీనివాస్‌నాయుడు, కోదాడ

సిగ్నల్స్‌ను త్వరలో పునరుద్ధరిస్తాం



పట్టణంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ కేబుల్ సమస్యతో పనిచేయడం లేదు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు తెలియజేశాం. టెక్నీషియన్ హైదరాబాద్ నుంచి రావాల్సి ఉంది. రెండు మూడు రోజుల్లో సిగ్నల్ లైట్లను పునరుద్ధరించి సమస్యను పరిష్కరిస్తాం.

– సురబీ రాంబాబు, ట్రాఫిక్ ఎస్‌ఐ, కోదాడ పట్టణం

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : కూచిపూడిలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : అన్ని వర్గాల అభివృద్ధే బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కూచిపూడిలో కల్యాణలక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్, పార్టీ ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీతో పాటు పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గడపగడపకు వెళ్లి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, సర్పంచ్ శెట్టిసురేష్, ఎంపీటీసీ శంకరశెట్టి కోటేశ్వరరావు, అబ్దుల్ నబీ, శెట్టి భాస్కర్, సాధినేని అప్పారావు, వెంకటేశ్వర్లు, రామారావు, శ్రీను, తిరపతయ్య, బాబురావు తదితరులు ఉన్నారు.

ముక్తుంబీకి నివాళి

కోదాడఅర్బన్ : కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండీ మహబూబ్ జానీ, కౌన్సిలర్ ఖదీర్‌పాషాల మాతృమూర్తి ఎండీ ముక్తుంబీ వయోభారంతో శుక్రవారం మృతి చెందారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పట్టణంలోని పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు ఆమె మృతదేహానికి నివాళులర్పించారు. నాయకులు నాగేశ్వరరావు, హుస్సేన్, శేషు, చంద్రశేఖర్, మధు, శ్రీనివాస్, గుండెల సూరి, శ్రవణ్, ఖాజా, లలిత, రమాశ్రీనివాస్, అపర్ణవెంకట్ పాల్గొన్నారు.

'మిషన్ భగీరథ'పై సమీక్షా సమావేశం

గరిడేపల్లి : గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆదేశాల మేరకు జెడ్పీటీసీ పోరెడ్డి శైలజార వీందర్‌రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవి కాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో తాగి నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. తాగు నీటి పైపులైన్ల లీకేజీపై మిషన్ భగీరథ ఈఈ పాపారావుతో పూర్తి స్థాయిలో చర్చించారు. గ్రామాల్లో నీటి సరఫరాలో లోపాలుంటే పరిష్కరించి పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేస్తామని ఈఈ పాపారావు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ వనజ, మిషన్ భగీరథ డీఈ వెంకట్‌రెడ్డి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ శ్రీనాథ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మాయమాటలతో మోసం చేస్తున్న కేసీఆర్



నేరేడుచర్ల : మేడారంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి

నేరేడుచర్ల : గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి నిధులు ఇస్తుంటే సీఎం కేసీఆర్ మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండలంలోని మేడారం గ్రామంలో జరిగిన శక్తి కేంద్రాల కర్నార్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత వైద్యం, విద్య అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకటేశ్వర్లు, శక్తి కేంద్రాల అసెంబ్లీ కోఆర్డినేటర్ అంభోజ్ల నరేష్‌గౌడ్, గ్రామ శక్తి కేంద్రాల ఇన్‌చార్జ్ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, బూత్ అధ్యక్షుడు సైదులు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నూనె సులోచన కోరారు. శుక్రవారం మండలంలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన ప్రజా గోస- బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మునగాల మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, బూత్ కమిటీ అధ్యక్షుడు అల్లి ఆనంద్‌కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శోభారాణి, నాయకులు సత్యనారాయణ, వెంకన్న పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



వేడుకల్లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

మునగాల : మండలంలోని రేపాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కోదాడలో మెగా జాబ్ మేళా



మాట్లాడుతున్న శశిధర్‌రెడ్డి, హెచ్‌ఆర్ ప్రతినిధులు

కోదాడ : నియోజకవర్గంలో ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించే విధంగా 72 కంపెనీలతో కోదాడలో మునుపెన్నడూ లేని విధంగా మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు బీఆర్‌ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ శశిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పెరిక భవన్‌లో కంపెనీల హెచ్‌ఆర్ ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని కంపెనీలలో కలిపి దాదాపు 9 వేల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, ఏయే కంపెనీలో ఎన్ని ఉద్యోగాలు ఉన్నాయో నోటీస్ బోర్డులను ఏర్పాటు చేశామని, నిరుద్యోగులు ముందుగా వాటిని పరిశీలించుకొని తమకు అవసరమైన కంపెనీ స్టాల్‌లో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని తెలిపారు. ఇప్పటివరకు ఐదు వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, చేసుకోలేని వారు శనివారం కూడా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే వారికి భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కోదాడ ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో చల్లా రామ్ కళ్యాణ్, మన్మోహన్, సత్యలేఖ, ప్రభాకర్, సన్రాన్, దిలీప్, వాణి నారాయణ, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు, సుశీలరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కోదాడ పట్టణంలోని పెరిక భవన్‌లో శనివారం నిర్వహించబోయే మెగా జాబ్‌మేళాను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. యూత్ ఫర్ జాబ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఐటీ, నాన్ ఐటీ కంపెనీలలో దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుంచి డిగ్రీ ఆపై చదివిన ప్రతి దివ్యాంగుడికి ఉద్యోగ అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలి



కోదాడరూరల్ : కరపత్రం ఆవిష్కరిస్తున్న వ్యవసాయాధికారులు, రైతులు

కోదాడరూరల్ : రైతులు వరికి బదులుగా పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపాలని కోదాడ వ్యవసాయ సంచాలకులు టి.వాసు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కాపుగల్లు రైతు వేదికలో పామాయిల్ సాగు విస్తరణపై రైతులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ పంట వరి కంటే లాభదాయకమని, పెట్టుబడి కూడా తక్కువ అని తెలిపారు. పంట సాగు చేపట్టే వారికి ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఏఓ రజిని, పతంజలి కంపెనీ డీజీఎం యాదగిరి, ఉద్యానవన అధికారి అనిత, ఏఈఓలు మహేష్, ఝాన్సీ, సోయా కంపెనీ ప్రతినిధులు వెంకట్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

మునగాల : మండలంలోని రేపాలలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై మండల వ్యవసాయాధికారి బి.అనీల్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు నీటి వసతి, ఎర్ర, ఇసుక నేలలు, నీరు నిలువ లేని నల్లరేగడి నేలల్లో కూడా బిందు సేద్యంతో ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చన్నారు. ఒక ఎకరానికి 57 మొక్కలు నాటుకోవచ్చని చెప్పారు. ఆయిల్‌పామ్ మొక్కలు ఒకసారి నాటుకుంటే నాల్గవ సంవత్సరం నుంచి ఎకరానికి సగటున 8 నుంచి 12 టన్నుల దిగుబడి చొప్పున 25 నుంచి 30 సంవత్సరాల వరకు వస్తుందని వివరించారు. ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సదస్సులో మండల వ్యవసాయ విస్తరణాధికారి నాగు, ఫీల్డ్ అధికారి సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ అమర్‌నాథ్, సర్పంచ్ పల్లి రమణ, ఆదిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



చిలుకూరులో ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

చిలుకూరు : కొత్త చిలుకూరులో ముత్యాలమ్మ నూతన దేవాలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామస్తులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమం నిర్వహించారు. అదేవిధంగా గ్రామస్తులు నవధాన్యాలు సమర్పించారు. కాగా గ్రామస్తులంతా ఐక్యతతో చందాలు వేసుకొని మే 7వ తేదీన నూతన బొడ్రాయి ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిపారు. ముత్యాలమ్మ గుడితో పాటు నూతన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి ప్రతిఒక్కరూ సహకరించాలని వారు కోరారు.

సంపూర్ణ అంధత్వ రహిత సమాజమే లక్ష్యం



మునగాల : నర్సింహులగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బిందు

మునగాల : సంపూర్ణ అంధత్వ రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎలక బిందు అన్నారు. శుక్రవారం మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నర్సింహులగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. వైద్యాధికారి శ్రీశైలం ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొప్పు ప్రమీల, ఎంపీటీసీ సభ్యురాలు కే.మదార్‌బీ, ఉప సర్పంచ్ పులి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్‌లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలోని 10వ వార్డులో శుక్రవారం 127 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో క్యాటరాక్ట్ ఉన్న 27 మందిని గుర్తించి వారిని ఆపరేషన్ కోసం సిఫారసు చేశారు. 32 మందికి కళ్ల జోళ్లు అందజేశారు. మరో 11 మందికి ఆర్డర్ ద్వారా తెప్పించి అందజేస్తామని క్యాంప్ కోఆర్డినేటర్ రామకృష్ణ తెలిపారు. డాక్టర్ సుష్మ, కంటి వైద్యులు మల్లిక, శివకుమార్, శివ కృష్ణ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటి వెలుగు'

హుజూర్‌నగర్‌రూరల్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ షేక్ సలీమారంజాన్ కోరారు. శుక్రవారం మండలంలోని బూరుగడ్డలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, బీఆర్‌ఎస్‌మండల నాయకులు షేక్ అలీపాషా, కార్యదర్శి ఉపేందర్, నాగలింగం తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని రంగాపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, ఎంపీటీసీ కడియం నళిని వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పాండునాయక్, డాక్టర్ నరేష్, వైద్య సిబ్బంది ఉన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని నారాయణపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. జెడ్పీటీసీ బానాల కవిత, వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, కంటి వెలుగు ఇన్‌చార్జ్ డాక్టర్.అనీత, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి, సర్పంచ్ నాగేందర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

న్యాక్ శిక్షణను వినియోగించుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : న్యాక్ ద్వారా ఇచ్చే శిక్షణను నిరుద్యోగులు వినియోగించుకోవాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని శ్రీనివాసపురంలో న్యాక్ ద్వారా శిక్షణ పొందిన కార్మికులకు శుక్రవారం యూనిఫామ్స్‌ను సర్పంచ్ పత్తిపాటి రమ్యానాగరాజుతో కలిసి ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ వారి సహకారంతో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కార్మిక సంక్షేమ మండలిలో పేరు నమోదు, లేబర్ కార్డు ఉండి 18 సంవత్సరాలు నుంచి 45 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారికి తాపి, ప్లంబింగ్, ఎలక్ట్రీషియన్, పెయింటింగ్‌పై 15 రోజుల పాటు ఉచిత నైపుణ్య శిక్షణను అందిస్తున్నారని తెలిపారు. శిక్షణ కాలంలో మధ్యాహ్న భోజనం, శిక్షణ పూర్తి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.4500 స్టైఫండ్, సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షణ రిసోర్స్ పర్సన్ సుదర్శన్, శ్రీనివాస్, వార్డు సభ్యులు పాపారావు, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, శ్రీనివాస్, శిక్షణ పొందిన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధరణిని రద్దు చేయాలని వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ కార్యకర్తలు

గరిడేపల్లి : ధరణిలో లోపాలను సరిచేయాలని, లేకుండా ధరణిని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం గరిడేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ జి.కార్తీక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడారు. తాతలు, తండ్రుల నుంచి సంక్రమించిన భూమి ఇతరుల పేర్ల మీద నమోదు అవుతోందని, పాత పట్టాదారు పాసు పుస్తకంలో ఉండి కూడా ఏమి చేయలేని స్థితిలో రైతులున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునా ధరణిలో తప్పులను సరి చేసే అధికారం తహసీల్దార్లకు ఇవ్వాలని, వారు క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు కొత్త పాసుబుక్‌లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిరుపతయ్య, మహేష్, నంద్యాల లింగారెడ్డి, సైదులు, బాలరాజు తదితరులున్నారు.

ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలి



ఎన్నెస్పీ ఈఈ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : కొత్తగూడెం మేజర్ కాలువ పరిధిలోని గ్రామాలకు సాగర్ కాలువ ద్వారా పూర్తిస్థాయిలో సాగు నీటిని విడుదల చేసి చేతికొచ్చిన పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లు ప్రసాద్ కోరారు. ఈమేరకు శుక్రవారం కోదాడ పట్టణంలోని సాగర్ కాలువ ఈఈ కార్యాలయంలో కార్యనిర్వాహక అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతినగర్, మొగలాయికోట, లక్కవరం, తమ్మర బండపాలెం, గోండ్రియాల, కొత్తగూడెం గ్రామాల్లో నీరందకు పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి కాలువలో పూడికను తొలగించి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు బద్దం వెంకటరెడ్డి, మాతంగి ప్రసాద్, శ్రీనివాసరావు, పుల్లయ్య, రాంబాబు పాల్గొన్నారు.

ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తే ఉద్యమిస్తాం



గరిడేపల్లి విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

గరిడేపల్లి : మెటార్లకు ఆటోమెటిక్ స్టార్టర్లను తొలగిస్తే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని సీపీఎం మండలకార్యదర్శి ఎస్‌కే యాకూబ్ హెచ్చరించారు. శుక్రవారం గరిడేపల్లి సబ్ స్టేషన్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం విద్యుత్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించి అంతిమంగా మీటర్లను ఏర్పాటు చేసి రైతులపై అదనపు భారం మోపేందుకు కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు తుమ్మల సైదయ్య, అంబటి భిక్షం, పఠాన్, మైబెల్లి, పుట్టల లక్ష్మయ్య, వలీ, సైదయ్య, ఆకుల అరవింద్, సైదిరెడ్డి, హుస్సేన్, వెంకయ్య, వెంకన్న, వెంకటేశం, సైదులు, పెంటయ్య తదితరులున్నారు.

రూ. లక్ష రుణమాఫీ చేయాలి

నేరేడుచర్ల : రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ సరితకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రూ.90 వేల లోపు మాత్రమే మాఫీ చేస్తామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, సీపీఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిలకరాజు శ్రీను, రేఖ ఉపేందర్, అంజనేయులు, దేవయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల సమయంలో భయాందోళన చెందొద్దు

మునగాల : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి, భయాందోళనలకు గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.పి.రవీందర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడి, భయాందోళన తదితర అంశాలపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది శారద, పాఠశాల ప్రిన్సిపాల్ మద్దూరి సాయిఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సహస్ర కుంకుమార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో సహస్ర కుంకుమార్చనను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చన, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, సర్పంచ్ షేక్ సలీమారంజాన్, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కోదండరామస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలో జీర్ణోద్ధరణలో ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, మహార్నివేదన, ప్రసాద వితరణ చేశారు. అనంతరం శ్రీవాసవి ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి భక్తుల సహకారంతో 350 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శ్రీనివాసరావు, సాంబశివరావు, రమణ, సునీత, రంజిత్, నర్సింహారావు, సాయి, చెన్నకేశవరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం

గరిడేపల్లి : మండలంలోని లచ్చాతండా- కపూర్య తండా శివారులో శ్రీమారెమ్మతల్లి, పోతురాజుల విగ్రహాలను శుక్రవారం శ్రీరామయ్యశర్మ, రాళ్లబండి రాజశేఖర్ శర్మ వేదమంత్రోత్సవాల మధ్య వైభవోపేతంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవానికి పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోతు పాండునాయక్, నళిని వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏకపక్షంగా సేవాలాల్ జయంతి

హుజూర్‌నగర్ : నియోజకవర్గంలోని బంజారా, గిరిజన ముఖ్య నాయకులను పిలవకుండా సేవా లాల్ జయంతిని ఏకపక్షంగా నిర్వహించారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బాలాజీనాయక్ ఆరోపించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో విలేకరులతో మాట్లాడారు. బంజారాభవన్ ప్రారంభోత్సవం, సే వాలాల్ జయంతికి ముఖ్య నాయకులను ఆహ్వా నించకుండా ఏకపక్షంగా నిర్వహించడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు రవి, రామకష్ణ ఉన్నారు.